విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 10, నవంబర్ 2022

11న రాష్ట్ర పర్యాటనలో నిలదీయండి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : దేశంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ బడా పారిశ్రామిక వేత్తలు అంబానీ ఆదానిలకు ఊడిగం చేస్తూ ఆరు కోట్ల ఆంధ్రుల త్యాగాలతో నిర్మించిన విశాఖ ఉక్కు కర్మాగారాని ప్రైవేటీకరణ చేస్తున్నారని సిగ్గుతో ఈనెల 11వ తేదీన విశాఖ నగరానికి వస్తున్న ప్రధానిని వ్యతిరేకించి నిలదీయాలని రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన లు తెలపాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్య నారాయణమూర్తి పిలుపునిచ్చారు. పట్టణంలో చక్ర హెూటల్లో మీటింగ్ హాల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, బాబా ఫక్రుద్దీన్, ఎన్.రంగ నాయుడు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన కలెక్టర్

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోనీ పలు ప్రభుత్వ కార్యాలయాలు, బాలికల వసతి గృహం, సచివాలయాలు, జగనన్న లే అవుట్‌లను జిల్లా కలెక్టర్ మన జీర్ జిలాని సామూన్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. తహశీల్దార్ కార్యాల యంలో గంటకు పైగా రికార్డులను పరిశీలించారు. మండల స్థాయి అధికారులతో సమావేశం అయ్యి ఆయా శాఖల పని తీరు పై ఆరాతీశారు. శిరివెళ్ల లోని సచివాలయం-2 తనిఖీ చేయగా సిబ్బంది ఇద్దరే ఉండటం, కొందరు అందుబాటులో లేకపోవడంతో సంబంధిత అడ్మిన్ స్టేతివ్ పై అగ్రహం వ్యక్తం చేశారు. శిరివెళ్ల మేజర్ పంచాయతీ లో జరగుతున్న అభివృద్ధి పనులు నిధుల వ్యయం, పనుల పురోగతి పై స్తానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు.సచివాలయ సిబ్బంది సమయాపాలన పాటించాలని హెచ్చరించారు.అలాగే కస్తూరిబా బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను, భోజన నాణ్యతను పరిశీలించారు. మజార గ్రామం అయినటువంటి కాధర భాధర గ్రామంలో జగనన్న లే అవుట్లను పరిశీలించి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మొక్క జొన్న ధాన్యం ఆరబోసిన మహిళా రైతు వద్దకు వెళ్లి పెట్టుబడి,దిగుబడి, గిట్టుబాటు ధరలు, అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ఈఓపీఆర్డి సాల్మన్ రాజ్, తహశీల్దార్ షేక్ మొహిద్దిన్, హౌసింగ్ ఏఈ అహ్మద్ బాషా, వర్క్ ఇన్స్పెక్టర్ మౌలాలి రెవిన్యూ సిబ్బంది,సచివాలయం సిబ్బంది, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

బుగ్గన అభివృద్ధి అంతా బూటకం

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన అభివృద్ధి అంటూ బూటకం చేస్తున్నాడని,ప్రజలు ఆయనను నమ్మే పరిస్థితులలో లేరని జిల్లా టీడీపీ అధ్యక్షుడు గౌరు వేంకట రెడ్డి అన్నారు. బుధవారం డోన్ టీడీపీ ఇంచార్జి మన్నే సుబ్బారెడ్డితో కలిసి పట్టణంలో 15 వ వార్డులో పర్యటించిన ఆయన కాలనీలో ఉన్న రోడ్లను చలించిపోయారు.దాదాపుగా 8 నెలలుగా అభివృద్ధి పేరుతో ఉన్న రోడ్ల తీసేసి,రాళ్ళ మయం చేశారని,ఇక్కడ మునిసిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ అభ్యర్థి గెలకడమే ఈ కాలనీ వాసులపై కక్ష సాధింపు చర్యలకు కారణమని,ఆయన చేసే అభివృద్ధి అంతా కార్యకర్తల జేబులు నింపి వచ్చే ఎన్నికల్లో ధన ప్రవాహంతో గెలవాలని చూస్తున్నాడని,అడ్డొచ్చిన టీడీపీ కార్యకర్తలపై కేసులు పెట్టడమే ఆయన చేసే అతి పెద్ద అభివృద్ధి అంటూ సెటైర్లు వేశాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ,మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య,పట్టణ కార్యదర్శి షేక్షావలి,రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్,కౌన్సిలర్స్ అంజి, రామ గోపాల్, రామమూర్తి,నాయకులు రూబెన్, మేకల నాగరాజు, తిరుమలేష్ చౌదరి,అడ్వొకేట్స్ భట్టు,మధు సూధన్ గౌడ్,భీమా రెడ్డి,యువ నాయకులు గౌతమ్ రెడ్డ్, ముల్లా,జాకీర్,సయ్యద్,అంజాద్,తిమ్మయ్య, అధిక సంఖ్యలో టీడీపీ శ్రేణులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

గడప గడప కార్యక్రమం సమీక్ష

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ : ఈ నెల 5,6 తేదీలలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై బుధవారం మాయలూరు సచివాలయంలో ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ మాయలూరు, రూపనగుడి గ్రామాలలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వంలో తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కారించాలని తెలిపారు. ప్రభుత్వం కేటాయించే రూ.20 లక్షలు గ్రామ సచివాలయ నిధులు రూ.13 లక్షలు మాయలూరు గ్రామానికి, రూ.7లక్షలు రూపనగుడి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. మాయలూరు గ్రామంలో ఇంటి స్థలాల సమస్యపై వచ్చిన గ్రామస్థుల ఫిర్యాదుపై ఖాళీ స్థలాన్ని తహసీల్దార్ రవికుమార్ తో కలిసి పరిశీలించి, త్వరలోనే లేఅవుట్లు ఎర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బుడ్డా చంద్రమోహన్ రెడ్డి, గజ్జల క్రిష్ణారెడ్డి, మాయలూరు గ్రామ సర్పంచ్ జనపాల సాయి రెడ్డి, రూపనగుడి సర్పంచ్ దేశం సోమశేఖర్ రెడ్డి, గ్రామ నాయకులు కర్నాటి చంద్రహాస్ రెడ్డి, రేనాటి నరసింహా రెడ్డి, ఉప సర్పంచ్ షేక్షావలిరెడ్డి, ఎంపీడీఓ ఉమహేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రేనాటి సూర్యచంద్రుల చరిత్ర అమోఘం

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ : రేనాటి సూర్య చంద్రులైన విప్లవ వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, కలియుగ దానకర్ణుడు బుడ్డా వెంగళరెడ్డిల చరిత్ర ఆమోఘమని ఆళ్లగడ్డ డిఎస్పీ వెంకటరామయ్య అన్నారు. బుధవారం ఉయ్యాలవాడలో బుడ్డా వెంగళరెడ్డికి విక్టోరియా మహారాణి బహుకరించిన బంగారు పథకం, రూపనగుడిలో నరసింహారెడ్డి వినియోగించిన ఖడ్గాన్ని డీఎస్పీ తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేనాటి గడ్డపై విధులు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆళ్లగడ్డ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై సత్యనారాయణ, వారసులు బుడ్డా విష్ణువర్ధన్ రెడ్డి, కర్నాటి నారాయణరెడ్డి, పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

విశాలాంధ్ర-డోన్ : విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని చిన్న మల్కాపురం వైద్యాధికారి డాక్టర్ పి.విజయ భాస్కర్ అన్నారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వైద్యవిజయ భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. ప్రతి రోజు స్నానం చేయాలని ఉతికిన బట్టలు వేసుకోవలన్నారు. జ్వరము, దగ్గు, జలుబు మరియు చర్మ సంబంధిత ఉన్న విద్యార్థులకు పరీక్షలు చేసి మందులను అందజేశారు..ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ ఇ ఓ ప్రభాకర్, హెల్త్ సూపర్వైజర్ అరుణ్ కుమార్, ప్రిన్సిపల్ గీత, హెల్త్ సూపర్వైజర్స్ పుష్పావతి, సుమిత్ర, ఏఎన్ఎం రాజకుమారి, ఎం ఎల్ హెచ్ పి సాయి వాణి, ఆశ రమాదేవి పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం

విశాలాంధ్ర-నందికొట్కూరు : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం లాంటిదని నందికొట్కూరు ఎంపీపీ మురళి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని వడ్డేమాన్ గ్రామానికి చెందిన వేముల కృష్ణారెడ్డి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి రూ 45 వేల చెక్కును రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీపీ తో పాటు గ్రామ వైసిపి నాయకులు అశోక్ రెడ్డి, శేఖర్ రెడ్డి, బ్రహ్మారెడ్డి చేతుల మీదుగా బాధితుని భార్య సరోజమ్మకు చెక్కును అందజేయడం జరిగింది అన్నారు. సరోజమ్మ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

రోడ్డు నిర్మాణ నాణ్యత పరిశీలన

విశాలాంధ్ర-డోన్ రూరల్: రోడ్డు నిర్మాణలలో ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లను క్వాలిటీ కంట్రోల్ రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న పట్టణంలోని శ్రీరామ టాకీస్ దగ్గర ఉన్న ఫ్లైఓవర్ నుండి రూరల్ పోలీస్ స్టేషన్ వరకు నిర్మించిన రోడ్డు నిర్మాణాన్ని బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులలో లోపాలు జరిగితే పనులు చేపట్టిన గు త్తేదారులను తొలగిస్తామని హెచ్చరించారు. ఎస్ఇ శివకుమార్, ఈఈ గీతారాణి, బైరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, రోడ్డు భవనాల అధికారులు శ్రీధర్ ,ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ న్యాయ సేవల దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని కోర్టు ఆవరణంలో బుధవారం జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవా సంఘం ఆధ్వర్యంలో ఐదవ అదనపు జిల్లా జడ్జి వాసు ఆదేశాల మేరకు న్యాయవాదులు ర్యాలీ నిర్వహించారు. ప్రజలందరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ,అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఉచిత న్యాయ సేవలు పొందవచ్చునని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. న్యాయ వ్యవస్థకు సంబంధించి ప్రజలలో అవగాహన కల్పించడానికి వారి నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రతి సంవత్సరం నవంబర్ 9వ తేదీన న్యాయ సేవల దినోత్సవమును జరుపుకుంటారన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీపీ సోమశేఖర్ రెడ్డి, ఏజీపీ షద్రక్ న్యాయవాదులు మురళీధర్ గౌడ్, సుబ్బరామిరెడ్డి, కెవి.సుబ్బశర్మ, సరిత, నేరెళ్ల మురళీమోహన్, మల్లికార్జున, తిమ్మయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

విధుల పట్ల అధికారుల నిర్లక్ష్యం

విశాలాంధ్ర - బనగానపల్లి : మండల కేంద్రంలోని మైనర్ ఇరిగేషన్ అధికారులు వీధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు బనగానపల్లి బిజెపి మండల అధ్యక్షులు బచ్చు శరత్ చంద్రకుమార్ పేర్కొన్నారు. శరత్ చంద్ర కుమార్, బిజెపి ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షుడు శివకృష్ణ యాదవ్ మాట్లాడుతూ కుక్కల గంటి చెరువు పై వినతిపత్రం ఇచ్చేందుకు మైనర్ ఇరిగేషన్ శాఖ కార్యాలానికి వెళ్లగా కార్యాలయం లో అధికారులు రెండు రోజులకొక సారి మూడు రోజులకొక సారి వస్తున్నారని అన్నారు. బిజెపి జిల్లా కార్యదర్శి యాదగిరి, శివరామిరెడ్డి, సురేష్, యాదవ్, బాల వెంకటేశ్వర్లు గోపాల్ పాల్గొన్నారు.

రాయలసీమ సత్యాగ్రహదీక్షకు సీపీఐ రామకృష్ణకు ఆహ్వానం

విశాలాంధ్ర - నంద్యాల : రాయలసీమ సత్యాగ్రహ దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపి రాయలసీమ హక్కులపత్రం శ్రీబాగ్ ఒడంబడిక అమలు కు సహకరించాలని విజయవాడ వామపక్ష రాష్ట్ర నాయకులను ఆహ్వానించినట్లు రాయలసీమ సాగు నీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి తెలిపారు. బుధవారం విజయవాడ మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ప్రచార కార్యదర్శులు రమణారెడ్డి, నిట్టూరు సుధాకర్‌రావులు సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణతో పాటు వామ పక్ష నాయకులకు అహ్వానం పలికారు. రాయలసీమ ప్రజాసంఘాల సమన్వయ వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 16న విజయవాడ ధర్నాచౌక్ లో రాయల సీమ సత్యాగ్రహ దీక్ష జరుగుతుందనీ, వామపక్ష ప్రజా ప్రతినిధులు సత్యాగ్రహ దీక్షలో పాల్గొని సంఘీ భావం తెలుపాలని వారు విజ్ఞప్తి చేసినట్లు బొజ్జా దశరథరామిరెడ్డి వివరించారు. శ్రీబాగ్ ఒడంబడిక, రాష్ట్ర విభజన చట్టాలలో రాయల సీమ అభివృద్ధికి కల్పించిన హక్కుల సాధనకు రాయలసీమ సత్యాగ్రహ దీక్ష నిర్వహిస్తున్నామని, వెనుకబడిన, పేదలపక్షాన నిలిచి పోరాడే వామపక్ష పార్టీలు రాయలసీమ హక్కుల పత్రం అమలు సాధన దిశగా పాలకులపై ఒత్తిడి పెంచాలని బొజ్జా దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ వైద్యశాలలో అన్నదానం

విశాలాంధ్ర- నందికొట్కూరు : పట్టణంలోని స్థానిక ప్రభుత్వ వైద్యశాల నందు బుధవారం శ్రీ నంది జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్, సిబ్బంది సహకారంతో కలియుగ దాన కర్ణుడు నందికొట్కూరు ప్రథమ సర్పంచ్ జువాజి సుంకన్న గౌడ్ సేవాసమితి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు, రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 9వ తారీఖున గర్భిణీ స్త్రీలకు, రోగులకు అన్నదానం చేయడం చాలా గర్వించదగ్గ విషయం అన్నారు. వైద్యులు డాక్టర్ రాయుడు హాస్పిటల్లో మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నారని గర్భిణీ స్త్రీలు 200 మంది పైగా వైద్య చికిత్సల కోసం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారంటే నందికొట్కూరుకు గొప్ప ఘనత అన్నారు. 30 పడకల ఆసుపత్రి నుంచి 50 పడకల హాస్పిటల్ కు సహకారం కావాలని డాక్టర్ రాయుడు అడగడం జరిగిందని ఈ విషయంపై ఏపీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ద్వారా ఉన్నత అధికారులతో చర్చించి సహకారం అందిస్తామన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం హాస్పిటల్ కు కావలసిన పరికరాలు అదేవిధంగా అన్ని విధాల కృషి చేస్తామన్నారు. ఇలాంటి గొప్ప సేవలు అందించే వైద్యులు మన పట్టణంలో ఉండడం అదృష్టమన్నారు. జువాజి సుంకన్న గౌడ్ సేవా సమితి అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, నంది జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బద్దుల శ్రీకాంత్, శ్లోక విద్యాసంస్థల చైర్మన్ సూది రెడ్డి శ్రీధర్ రెడ్డి, నవనంది స్కూల్ కరస్పాండెంట్ శ్రీధర్, కిరాణం మర్చంట్ అసోసియేషన్స్ ప్రెసిడెంట్ మన్సూర్, కౌన్సిలర్‌లాలు, అబుబకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో అందరికి సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - నందికొట్కూరు : రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని నియోజకవర్గ ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొణిదెల గ్రామంలో మూడవరోజు గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆయన ప్రతి గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి చేస్తున్న జన రంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి దీవించాలని కోరారు. ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత అధికారులకు, సచివాలయ సిబ్బందికి సూచించారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్‌ను, ప్రభుత్వ బాలుర వసతి గృహంను సందర్శించి వారి పని విధానంపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొంగర నవీన్, హౌసింగ్ డైరెక్టర్ రమాదేవి, సింగిల్ విండో అధ్యక్షులు హుస్సేనయ్య, ఉప సర్పంచ్ భాస్కర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ బాలస్వామి, ఆలయ కమిటీ చైర్మన్ కిరణ్ కుమార్, తాసిల్దార్ రాజశేఖర్ బాబు, ఎంపీడీవో శోభారాణి, యు ఆర్ డి శర్మ, మండల వ్యవసాయ అధికారిని శ్రావణి, సచివాలయ సిబ్బంది, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రారంభమైన నియోజకవర్గం ఆటల పోటీలు

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : శ్రీశైలం నియోజకవర్గం ఆటల పోటీలు ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఘనంగా ప్రారంభించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశైలం నియోజవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఆసియా మారిఫ్, సభాధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి సక్రు నాయక్ వ్యవహరించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం స్థాయి క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులను ఉద్దేశించి మీరు భవిష్యత్తులో ప్రతిభ కలిగిన క్రీడాకారులుగా తయారు కావాలని, క్రమశిక్షణ కలిగి ఉండాలని,అదేవిధంగా మంచి పౌరులుగా తయారు కావాలని ఆశించారు. శ్రీశైల నియోజకవర్గ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి సహకారంతో ఇక్కడ క్రీడలు నిర్వహించబడుతున్నాయన్నారు. డిసెంబర్ నెలలో జూనియర్ కోకో రాష్ట్రస్థాయి పోటీలు వారి ఆర్థిక సహాయంతో నిర్వహించబడుచున్నవి అన్నారు. సబ్ జూనియర్ కోకో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్న అబ్దుల్ జుబేరుకు శ్రీ భువనేశ్వర్ రెడ్డి రూ.50 వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జడ్పిటిసి శంకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ ,విజయ చౌదరి, రషీద్,రంగస్వామి,సుల్తాన్,వైసీపీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, జెడ్ శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు పద్మలత రవికుమార్ సోమన్న దేవానంద్ మురళి నాయక్ సురేష్ నాయుడు రాఘవయ్య సుదర్శన్, ఓబ్లేస్ శివలింగమయ్య చంద్రశేఖర్,రఫిక్ పాల్గొన్నారు.

సింగనపల్లిలో తోట బడి

విశాలాంధ్ర - అవుకు : మండలంలోని సింగనపల్లి గ్రామంలో మిరప తోటలో తోటబడి కార్యక్రమాన్ని సింగనపల్లి వ్యవసాయ సహాయ కుడు భాష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నవంబర్ నెలలో మిరప పంటపై నల్ల తామర పురుగు ఎక్కువగా ఆశిస్తుందని వీటి నివారణ సస్యరక్షణ చర్యలో భాగంగా వేపనునే 1500,3 ఎంఎల్/లీటర్ 10000 2ఎంఎల్/ లీటర్,డైఫెంతురిన్ 1గ్రా/లీటర్,ఫిప్రోనిల్ 2మి. లి/ లీటర్,ఫిప్రోనిల్ 80 0.3 గ్రా /లీటర్,,టోల్ఫెన్పీరాడ్ 2 మీ.లి /లీటర్, స్పైనే టోరం 1మీ.లి/ లీటర్,థాయక్లోప్రైడ్ 2 మీ.లి/లీటర్, సయాంట్రానిలిప్రోల్ 2 మీ.లి/ లీటర్ పిచికారి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు చిన్న పుల్లారెడ్డి పెద్ద పుల్లారెడ్డి, మద్దిలేటి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జొన్న పంటను దున్నేసిన రైతు

విశాలాంధ్ర - చాగలమర్రి : అధిక వర్షాలు , తెగుళ్ల వల్ల రబీలో సాగు చేసిన జొన్న పంట దెబ్బతింది. పంట దిగుబడి వచ్చే పరిస్థితి లేకపోవడంతో చాగలమర్రి గ్రామానికి చెందిన మహిళా రైతు వలిసా గారి బీబీ సాగు చేసిన 6 ఎకరాల జొన్న పంటను బుధవారం దున్నేశారు. రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టామని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరారు.

నేడు గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని అబ్దులాపురం,కోరుమాను పల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు వైకాపా మండల కన్వీనర్ అంబటి గురివి రెడ్డి తెలిపారు. బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని తెలిపారు.ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు సమస్యలను వారు ప్రత్యక్షంగా అడిగి తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. ప్రజలు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నాణ్యతలేని బ్రిడ్జి నిర్మాణం

విశాలాంధ్ర- రుద్రవరం : మండల కేంద్రానికి సమీపంలో ఉన్న తహశీల్దార్ కార్యాలయం ప్రాంతంలో రంగయ్య బావి వద్ద ఇటీవల కాంట్రాక్టర్లు నా ణ్యత లేకపోవడ ంతో నిర్మించిన బ్రిడ్జి బుధవారం పెచ్చులూడి పోతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అటువైపుగా నిత్యం వ్యవసాయ కూలీలు ,బాటసారులు, వాహనాదారులు వెళుతూ ఉంటారు. బ్రిడ్జి పెచ్చులూడి పడటంను గుర్తించిన ప్రజలు ఏ క్షణంలో పూర్తిగా బ్రిడ్జి కూలి పడుతుందోనని భయాందోళన చెందుతున్నారు. రంగయ్య బావి వద్ద గత కొన్ని సంవత్సరాల క్రితం అధికారులు బ్రిడ్జిని నిర్మించారు. అది కూలి పడుతుందని గుర్తించి ప్రభుత్వము నూతన బ్రిడ్జిని ఏర్పాటు చేయడానికి బ్రిడ్జిని పూర్తిగా తొలగించారు. దాని స్థానంలో నూతన బ్రిడ్జిని ఏర్పాటు చేసే క్రమంలో తీసివేసిన పైపులనే తిరిగి అదే స్థానంలో పైపులను వేసి బిడ్జిని కట్టారు. బ్రిడ్జిని కట్టిన కొన్ని రోజులకే ఇలా బ్రిడ్జి ఉండటంను ప్రజలు ఆందోళన చెందుతున్నారు.. ప్రస్తుతం కార్తీక మాసం కావడంతో మండల కేంద్రంలో ఉన్న వాసాపుర వెంకటేశ్వర స్వామి గుడికి భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుండి వస్తుండంతో రద్దీ ఏర్పడింది. ఏ క్షణంలో నైనా బ్రిడ్జి పూర్తిగా కూలిపడుతుందని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరించి నాసిరకంగా బ్రిడ్జిని నిర్మించారని , అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే కాంట్రాక్టర్లు నాసిరకంగా నిర్మించారని ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత ఉన్నతాధికారుల స్పందించి ప్రమాదం జరగక ముందే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

విద్యుత్ సౌకర్యం ఏర్పాటు

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల బీసీ కాలనీలో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ డి హుస్సేన్ బి గురప్ప పేర్కొన్నారు. నూతనంగా ఏర్పడినటువంటి కాలనీకి ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల భిజేంద్ర రెడ్డి గారి సహకారంతో మండల విద్యుత్ శాఖ ఏఈ ఆదేశాల మేరకు కోటపాడు గ్రామంలో నూతన ట్రాన్స్ఫార్మర్, నూతన స్తంభాలు, మరియు కేబుల్ సౌకర్యం కల్పించి బుధవారం విద్యుత్ సరఫరా సౌకర్యం కల్పించామన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ డి హుసేన్ బి గురప్ప మాట్లాడుతూ కోటపాడు గ్రామంలో మౌలిక వసతులకు పెద్ద పీట వేస్తూనే జగనన్న నవరత్నాలు, అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందిస్తున్నామన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు పేరాయిపల్లి విద్యార్థులు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మండలంలోని పేరాయిపల్లి జడ్పీహెచ్ స్కూల్ నందు ఎనిమిదవ తరగతి చదువుతున్న మహబూబ్బీ,తలారి తనుషాలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అక్టోబర్ నెల 16వ తేదీన నంద్యాల జిల్లా గుడ్ షెఫర్డ్ హై స్కూల్‌లో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో చక్కని ప్రతిభ కనబరిచి ప్రకాశం జిల్లా చెవ్వుర్లో జరిగే బాల్ బాడ్మింషన్ పోటీలలో నవంబర్ నెల 11నుండి 13 వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడుమహబూబ్‌బాషా, ఉపాధ్యాయులు సీతా రామయ్య, శేషసాయినారెడ్డి,కుమార్,చంద్ర,పద్మావతి,విజయామని, వ్యాయామ ఉపాధ్యాయుడుశ్రీనివాసరెడ్డి విద్యార్థినులకు ప్రోత్సహించారు.

రజకుల సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలో రజకుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామున్ కు తాలూకా బిజెపి ఇంచార్జ్ భూమా కిషోర్ రెడ్డి బుధవారం వినతిపత్రం అందజేశారు. పట్టణ శివారులో ఉన్నటువంటి వక్కిలేరు వాగు వద్ద (దోబీ ఘాట్‌లో) రజకులు 80 సంవత్సరాల నుండి బట్టలు ఉతుకుతూ జీవనం సాగిస్తున్నారని ప్రస్తుతం ఆ స్థలంలో ఆళ్లగడ్డ మున్సిపాలిటీ సేవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మిస్తుండడంతో రజకులు బట్టలు ఆరవేసు కొనేందుకు ఇబ్బందిగా ఉందని రజకులు తమ సమస్యను భూమా కిషోర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన ధోబి ఘాట్ దగ్గరికి వెళ్లి స్థలాన్ని పరిశీలించడం జరిగింది. వెంటనే రజకులను తీసుకొని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు దృష్టికి తీసుకెళ్లి రజకుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వద్దకు రజకులను తీసుకెళ్లి వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను భూమా కిషోర్ రెడ్డి కోరడం జరిగింది.

కల్లు దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర-నంద్యాల రూరల్: ప్రభుత్వ ఆదేశాల మేరకు నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో మరియు టేక్కే ప్రాంతంలోనున్న కల్లు దుకాణాలను టాడి యాపర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ వారు నిర్వహించే దుకాణాలను మరియు ప్రభుత్వం నిర్వహించే వైన్ షాపులను నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు అబ్కారీ శాఖ జిల్లా అధికారి రవికుమార్ రెడ్డి బుధవారం తన సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్సు కలిగిన కల్లు దుకాణ యజమానులు తప్పనిసరిగా వ్యాపార సమయం వేళలు పాటించాలన్నారు. అలాగే కల్లుబాటిల్లను మినికిట్ ద్వారా పరీక్షలు నిర్వహించగా ఏ విధమైన కల్తీ లేదని తెలిసిందన్నారు. కానీ రసాయన పరీక్షల నిమిత్తము నమూనాలు సేకరించి పరీక్షలకు పంపడం జరిగిందన్నారు. అనంతరం గోస్పాడు మండలంలోని దీబగుంట్ల ప్రభుత్వ వైన్ షాప్ ను మరియు సిరివెళ్ల మండలంలోని బోయలకుంట్ల గ్రామంలో నున్న వైన్ షాపులను తనిఖీ చేసి స్టాకు ఎంత ఉందని అడిగి తెలుసుకొని సూపర్వైజర్లకు సేల్స్ మెన్ వారికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈయన వెంట సిఐ కృష్ణమోహన్ ఎస్సై సందీప్ యాదవ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-కోవెలకుంట్ల: జననీ మహిళా బ్యాంక్ ఆధ్వర్యంలో బుధవారం చెవి,ముక్కు,గొంతు,కంటి పరీక్షల ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని శాంతిరాం మెడికల్ కాలేజీ, జనరల్ హాస్పిటల్ సహకారంతో మహిళా బ్యాంక్ ఏర్పాటు చేయడం జరిగింది. వైద్యులు ఈ ఎన్ టీ వైద్యులు యమునా రెడ్డి, డాక్టర్ సుదర్శన్ రెడ్డి, ఆడియో లిస్టు జమాల్ బి లు 70 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు మహిళా బ్యాంక్ అధ్యక్షులు సుజాత తెలిపారు.పద్మావతమ్మ, కోశాధికారి హరి ప్రియ, సిఈవో రమణ,సావిత్రి,రత్నమ్మ వసంత,పద్మావతి, మార్కెటింగ్ ఇన్చార్జిలు కిషోర్ బాబు,వైవిరమణ,జిలాని బాబు,సీతారామయ్య, సుబ్రహ్మణ్యం,ప్రసాదు, పవన్ కుమార్,సురేష్ పాల్గొన్నారు.

ఆర్థిక సాంకేతిక అక్షరస్యత సదస్సు

విశాలాంధ్ర - గడివేముల : మండల పరిధిలోని కొర్రపోలురు గ్రామంలో మంగళవారం నాడు ఆర్థిక సాంకేతిక అక్షరాస్యత సదస్సు నాబార్డ్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేయడమైనదని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ వర్జిల్ జాన్, కళాజాతర సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ జాన్, కళాజాతర సిబ్బంది మాట్లాడుతూ ప్రజలందరికి బ్యాంకు ద్వారా వచ్చే పొదుపు పథకాలు, రుణ పథకాలు, సామాజిక భద్రతకు సంబందించిన పథకాల గురించి అలాగే సాంకేతిక సదుపాయాలైన ఏటీఎం,మొబైల్ బ్యాంకింగ్ లాంటి సేవల గురించి వారు వివరించారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు లో ఫిక్స్ డిపాసిట్ లపై అత్యధిక వడ్డీ ఇస్తుందని, అలాగే బ్యాంకులో ఇతర సదుపాయల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ మేనేజర్ విష్ణు తేజ నాయుడు, వ్యాపార ప్రతినిధి బజార్, బిసి లు, బ్యాంకు సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 10, నవంబర్ 2022

ఎమ్మిగనూరు నుండి దైవందిన్నెకు ప్రధాన రహదారిని నిర్మించాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు దైవందిన్నె గూడూరు ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం అయిందని సీపీఐ - ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. బుధవారం సీపీఐ మండల కార్యదర్శి చిన్నన్న,సహాయ కార్యదర్శి రాజీవ్,రైతు సంఘం జిల్లా నాయకులు సత్తెన్న మాట్లాడుతూ ఎమ్మిగ నూరు నుండి తిమ్మాపురం, దైవందిన్నె మీదుగా వివిధ గ్రామాలకు ప్రధాన రహదారిలో ప్రయాణించే ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ రహదారిలో భారీ ఇసుక ట్రక్కులు తిరగడం వల్ల రోడ్డు పూర్తిగా పాడైపోయిందన్నారు. భారీ వాహనాలు ఈ రోడ్ల పైన తిరగడం వల్ల మోకాలి లోతు గుంతలు పడి రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. వాహనదారులు చాలా ఇబ్బందులకు గురై పడుతూ లేస్తూ వారి గమ్యాన్ని చేరుకుంటున్నారని ఈ రోడ్డు నిర్మాణం చేపట్టి కొన్ని సంవత్సరాలు గడిచిన ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఎమ్మిగనూరు నుండి కలుగొట్ల తిమ్మాపురం ధైర్యం దిన్నె మీదగా వివిధ పిల్లలకు వెళ్లే రహదారిని నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఈ రోడ్డుని పునర్నిర్మానం చేపట్టే వరకు సీపీఐ,ఏఐవైఎఫ్‌గా దశలవారీగా ఉద్యమాలు చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నరసింహులు మల్లికార్జున గౌడ్ రామకృష్ణ ఏఐవైఎఫ్ నాయకులు పౌలు ప్రేమ రాజు నాగరాజు యేసు రాజు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

కంప చెట్లతో మూసుకుపోయిన రోడ్డు

విశాలాంధ్ర - మద్దికేర రూరల్ : మండల కేంద్రమైన మద్దికేర పరిధిలోని పెరవలి గ్రామంలో రోడ్డుకి అడ్డంగా కళ్ళకంప చెట్లు పెరగడంతో వాహనాలకు రాకుపోకులకు ఇబ్బందికరంగా ఉంది. ఇంతకుముందు అదే రోడ్డులో అనేక ప్రమాదాలు చోటుచేసుకు న్నాయి. రోడ్డుకి ఇరువైపు లో ఉన్న కంప చెట్లు పోయే వాహనాలకు ఇబ్బందిగా మారు తుంది. ఇప్పటికైనా అధికారులు రోజు పోతూ వస్తూ ఉన్నా కూడా పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు.పొద్దున లేవ గానే పొలాలకు వెళ్లేటప్పుడు అటువైపు ఇటువైపు వచ్చే వాహనాలు వస్తున్నాయా లేదాఅనేది కూడా అర్థం కావట్లేదు. ఈచెట్ల వల్ల ప్రజలకి చాలా ఇబ్బందిగా మారింది. ఇప్పటికైనా అధికారులు గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోని వీలైనంత త్వరగా చెట్లను తొలగించాలని ప్రజలు కోరారు.

చౌక దుకాణంలో నిలువు దోపిడి

విశాలాంధ్ర -ఆదోని రూరల్ : మండలంలోని ఇస్వి గ్రామంలో చౌక దుకాణ నిర్వాహకుడు కార్డుదారులకు ప్రభుత్వమందిస్తున్న రాయితీ బియ్యం తూకల్లో మోసాలకు పాల్పడుతూన్న చిత్రం విశాలాంధ్రకు దొరికింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనలో భాగంగా కోట్ల రూపా యలు వెచ్చించి ప్రతిష్టాత్మకంగా నెలవారీగా పంపిణీ చేస్తున్న రాయితీ బియ్యాన్ని కొలిచే కాటాపై గోనసంచే,ప్లాస్టిక్ డబ్బాలు ఉంచి అక్రమంగా నిట్ట నిలువునా 2కేజీలు సర్కారిబియ్యాన్ని కొల్లగొడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు.కాటా కూడా సరిగా లేదని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇదేంటని కొందరు తెల్ల రేషన్ కార్డు దారులు సంబంధిత డీలర్ను ప్రశ్నిస్తే, ఒక గోన సంచిలో ప్రభుత్వం 50 కేజీలు తూకానివ్వడం జరుగుతుందని, కొలతకు 46కేజీలు మాత్రమే వస్తాయని, సివిల్ సప్లై సిఎస్డిటి అధికారికి నెలసరి మామూలు అందజేయాలని ఈ మాత్రం కొలతలు ఇవ్వకపోతే మాపై భారం పడుతుందని కార్డుదారులతో ఆ డీలర్ చెప్పన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.సివిల్ సప్లై సిఎస్డిటికి మామూలు ఇవ్వకపోతే మరుసటి నెలకోటకి డీలర్లకు అనేక షరతులతో చుక్కలు చూపిస్తారంటూ డీలర్ చెప్పు కొస్తున్నట్లు సమాచారం. సివిల్ సప్లై డిపార్ట్మెంట్ నుంచి తహశీల్దార్‌కు నెల మామూలుగా అందజేస్తున్నట్లు సివిల్ సప్లై అధికారి డీలర్లతో వాదిస్తున్నట్లు సమాచారం తెలిసింది. పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజల ఆకలి తీర్చే దిశలో అడుగులు వేయాల్సిన సంబంధిత అధికారులు అక్రమ సంపాదనకు పాల్పడడం దారుణం. కరోనా కష్టకాలం నుంచి ప్రజలు పడుతున్న ఆకలి దుస్థితిని పరిగణలోకి తీసుకుని కేంద్ర ప్రభుత్వం పీఎం ఉచిత బియ్యం పథకంలో భాగంగా అక్టోబర్ రావలసిన కోట దొడ్డిదారిన తరలించి అక్రమంగా సొమ్ము పోగు చేసుకున్నట్లు బహిరంగంగా ప్రజలు చర్చించుకుంటున్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.చౌక బియ్యం పంపిణీలో జరుగుతున్న అవినీతిని అరికట్టాల్సిన అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారు.ఉన్నత స్థాయి అధికారులు విచారణ చేపట్టి అక్రమ సంపాదికులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సిఎస్డిటి వలిని వివరణ కోరగాప్రభుత్వం నియమించిన చౌక డీలర్లతో నయా పైసా కూడా తీసుకోవడం లేదని,ఇటువంటి ఆరోపణలు అవాస్తమంటూ ఆయన తోసిపుచ్చారు.

అక్రమ కట్టడ నిర్మాణాన్ని నిలిపివేయాలి

విశాలాంధ్ర - హొళగుంద : పెద్దబావి వద్ద చేపడుతున్న అక్రమ కట్టడ నిర్మాణాన్ని నిలిపి వేయాలంటూ వీరశైవ లింగాయత సంఘం నాయకులు వీరభద్ర గౌడ్, గవి సిద్ధప్ప,బసవ వీరభద్రప్ప బుధవారం ఎండిఓ దాసానాయకు వినతి పత్రం సమర్పించారు. పెళ్లిళ్ల శుభకార్యాలకు వెళ్లి ఊరు పెద్దబావి వద్ద గంగమ్మపూజలు చేస్తామని అక్కడ అక్రమ కట్టడం నిర్మించి ఊరు పెద్దబావి వైపునకు వాకిలి పెడితే ప్రజలకు భక్తులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ఆరోపించారు. అక్రమ వాకిలి నిర్మాణాన్ని నిలిపివేయాలని లేకపోతే ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర- కర్నూలు లీగల్ : అధిక వర్షాల కారణంగా పంటవేసి నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందజేసి,తక్షణమే రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని,నకిలీ విత్తనాల దందాపై ఉక్కు పాదం మోపాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.జగన్నాథంలు డిమాండ్ చేశారు.మంగళవారం సీపీఐ,ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. అనంతరం తహశీల్దార్ శివ ప్రసాద్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సకాలంలో వర్షాలు రావడంతో రైతులు ప్రధాన పంటలైన ఉల్లి,మిరప, వరి,పత్తి,వేరుశనగ,కంది, ఆము దము,జొన్న కొర్ర మొదలైన పంటలు ఇస్తారని సాగు చేశారని అన్నారు. ఉల్లి,మిరప పంటలకు ఎకరాకు 60వేల పంట నష్టపరిహారం ఇవ్వాలని, ప్రత్తి,వేరుశనగ, కంది మొదలైన పంటలకు ఎకరాకు 40వేల పంట నష్టపరిహారం ఇవ్వాలని వారు అన్నారు. పంట నష్టపరిహారాన్ని అంచనా వేయడానికి కేంద్ర పరిశీలన బృందం జిల్లాలో పర్యటించాలని, పంటల భీమా పథకం పూర్తి స్థాయిలో అమలు చేయాలని, ఖరీఫ్ సీజన్ లో రైతులు బ్యాంకుల్లో తీసుకున్న పంట ఋణాలను మాఫీ చేయాలని వారు తెలిపారు. జిల్లాలో నకిలీ దందాపై ఉక్కుపాదం మోపి,రైతులకు న్యాయం చేయాలని అన్నారు. కావున ప్రభు త్వం తక్షణమే స్పందించాలని, లేనిపక్షంలో రైతులతో, నష్టపోయిన పంటలతో ప్రభుత్వ కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ఆందోళ నలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు సి.మహేష్, సీపీఐ మాజీ మండల కార్యదర్శి పి.దస్తగిరి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఏ.ఈశ్వర్,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్,రైతు సంఘం నాయకులు గోపాల్ రెడ్డి,సుధాకర్ గుట్టపాడు,శకునాల రైతులు నాగరాజు, గిరి, రమణ,బాలు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రీడా పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర- పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులు అండర్ 14,17 విభాగాలలో జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి బుధవారం విలేకరులకు తెలిపారు. గత రెండు రోజుల క్రితం మంత్రాలయంలో నియోజకవర్గ స్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో పెద్దకడబూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అన్ని విభాగాలలో సత్తా చాటారు. ఈ సందర్భంగా అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం పాఠశాల విద్యాకమిటి చైర్మన్ అనిల్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి క్రీడలలో రాణించడానికి కృషి చేసిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ స్వర్ణలతను అభినంది ంచారు. అలాగే జిల్లా స్థాయిలో కూడా రాణించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ అభినందన సభలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత దంత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర -ఆదోని రూరల్ : పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ అపర్ణ (బిడిఎస్) బుధవారం ప్రారంభించారు. విద్యార్థులకు ఉచితంగా అనంత వైద్య పరీక్షలు చేపట్టి, జాగ్రత్తలపై పలు విషయాలు సూచించారు. జీవన మనుగడకు దంతాలు ప్రధానమైనవి అని జాగ్రత్తలు తీసుకోక తప్ప వని సూచించారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం సురేష్,ఆర్ఐ రంగారెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు,ప్రిన్సిపల్ గౌసియా కానమ్,చిట్టిబాబు సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనులు కల్పిస్తాం

విశాలాంధ్ర - మద్దికెర : మండ ల పరిధి లోని ఆయా గ్రామాల్లోని ప్రజలు ఎవరు వలస వెళ్ల కండని ఉపాధి పనులు కల్పిస్తాం అని ఎంపీడీవో నరసింహమూర్తి అన్నారు. బుధవారం మద్దికెరలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పనులు అయిపోయిన గ్రామాలలో ఉపాధి పనులు మొదలు పెట్టాలని ఉపాధి సిబ్బందికి ఆదేశించారు. మండలంలో ఎవరు కూడా వలసలకు వెళ్ళకండని సూచించారు. అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో ఏపీవో రవీంద్ర,టీఎ నరేంద్ర,ఎఫ్ఏలు పాల్గొన్నారు.

ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో అందించాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలన్నింటిని సకాలంలో అందించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. బుధవారం బి.క్యాంప్‌లోని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బంగి శ్రీధర్ మాట్లాడారు. వచ్చే పీఆర్సీ సంఘం నియామకం తాము కోరడం లేదని, ఫిట్ మెంట్ ఇతర ప్రయోజనాల ఖరారుపైనే తమ పోరాటం ఉంటుందని వెల్లడించారు. ప్రథమ కౌన్సిల్ సమావేశంలో ఉద్యోగుల సమస్యల చర్చా వేదికకు వేయిమందికి పైగా ఉద్యోగులు హాజరుకాగా, వారంద రికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కార్యదర్శి కె.వెంకట రమణ, సిటీ అధ్యక్షులు గద్వాల క్రిష్ణమూర్తి, సిటీ కార్యదర్శి చెన్న క్రిష్ణలు పాల్గొన్నారు.

సీపీఐ, రైతుసంఘం ఆందోళన విజయవంతం

విశాలాంధ్ర - కర్నూలు : అధిక వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు న్యాయపరమైన నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కర్నూలు జిల్లాలో ఈనెల 7వ తేదీన సీపీఐ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామ సచివాల దగ్గర ధర్నాలు విజయవంతం అయినట్లు ఏపీ రైతుసంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి కె జగన్నాథం ఒక ప్రకటనలో తెలిపారు.సీపీఐ ,సీపీఐ రాష్ట్రసమితి పిలుపు మేరకు ఈనెల 7వ తేదిన కర్నూలు, కోడుమూరు,గోనెగండ్ల ఎమ్మిగనూరు, మంత్రాలయం, పెద్దకడబూరు, నందవరం,కోసిగి,కౌతాళం,ఆదోని ఆలూరు,ఆస్పరి, దేవనకొండ, పత్తికొండ, తుగ్గలి, మద్దికెర,వెల్దుర్తి, కల్లూరు తదితర మండలంలో 106 గ్రామ సచివాలయం దగ్గర ధర్నాలు నిర్వహించి నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.జగన్నాథం అభినందనలు తెలిపారు.

ఆరోపణలు అవాస్తవం

విశాలాంధ్ర - దేవనకొండ : మండల పరిధిలోని వెలమకూరు గ్రామ పంచాయతిలో జలజీవన్ కింద అక్రమాలు జరిగాయని ఆరోపణలు అవాస్తవమని గ్రామ సర్పంచు టి భాస్కర్ అన్నారు. బుదవారం దేవనకొండ టిడిపి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జలజీవన్ కింద డబ్బులు వసూలు చేశామని గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ఆరోపణలు చేయడం హాస్యస్పదమన్నారు. పంచాయతి అభివృద్ధి కోసం నిధులను సమికరించి జమ చేస్తే దానిని అసత్యంగా ప్రచారం చేసి లబ్ధిపొందాలనుకోవడం వారి భ్రమగానే మిగులుతుందన్నారు.గతంలో చేసిన వాటర్‌స్కీం పనులలో చాలా దోపిడి జరిగిందని వాటిని బయటికి తీస్తామనే మాపై వారు ఆరోపణలు చేస్తున్నారని పంచాయతి అనుమతులు లేకుండా మండలస్థాయి అధికారి ప్రమేయంతో అక్రమ ఇసుక దందాకు తెరతీయడం జరిగిందన్నాడు. ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తే ఏవ్వరు ఏలాంటివారో ప్రజలు గమనిస్తారని,చేసిన పనులపై బహిరంగ చర్చకు సిద్దమని సర్పంచు తెలిపారు. గ్రామస్తులుజగదీష్,పాండు,నర్సన్న,సురేష్ ,తదితరులు ఉన్నారు.

జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : ఈనెల26, 27,28, తేదీలలో రాజమండ్రిలో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డి.సి.రహమాన్,సీపీఐ మండల కార్యదర్శి ఎం.నరసరావు లు పిలుపునిచ్చారు. బుధవారంసీపీఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ కార్యదర్శి నెట్టికల్ అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల నిధులను ప్రభుత్వం దారి మళ్ళించడం తగదని, జీవో నెంబర్ 17ను రద్దు చేయాలని, ప్రభుత్వం దారి మళ్లించిన నిధులను తక్షణమే స్పందించి సంక్షేమ బోర్డులోకి జమ చేయాలని డిమాండ్ చేశారు.

నూతన కమిటీ ఎన్నిక :- భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులుగా ఎం.కోమేష్, ఉపాధ్యక్షులుగా బి.వీరేష్, వై.శంకర్,మాదన్న, కార్యదర్శి గా వి. వీరస్వామి, సహాయ కార్యదర్శులుగా చంద్ర, లోకేష్, గోవింద్, కోశాధికారిగా హనుమంతు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రహంతుల్లా, తోపాటు 28 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సుల్తాన్, శ్రీనివాసులు,రవి,సుభాన్, మాభాష, హనుమంతు, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

కరాటే చాంపియన్ పోటీలలో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర : కర్నూలు (ఎడ్యుకేషన్) : శంకరాస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు 2022 నవంబర్ 6న విజయవాడలో జరిగిన ఇన్విటేషనల్ స్టేట్ కరాటే ఛాంపియన్షిప్‌లో శంకరాస్ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు వి.శిరీష (మొదటి సంవత్సరం) కటాస్ విభాగంలో స్వర్ణ పథకం, కమిటీ విభాగంలో కాంస్య పథకం చారని కళాశాల డైరెక్టర్ తెలిపారు. అదేవిధంగా వి.రేవంత్ కుమార్ కటాస్ విభాగంలో స్వర్ణ పథకం, కమిటీ విభాగంలో వెండి పతకం సాధించారనీ తెలిపారు.ఈసందర్భంగా రాష్ట్ర స్థాయి పథకాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.ఈ అభినందన కార్యక్రమంలో అధ్యాపకులు సుమలత,యన్ యస్‌యస్ ప్రోగ్రాం ఆఫీసర్ మద్దిలేటి,పిడి చిన్నమద్దయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-మద్దికెర : మండల కేంద్రమైన మద్దికేర గ్రామంలోని శివ జ్యోతి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు గ్రామానికి చెందిన బ్యాండ్ మాస్టర్ లక్ష్మయ్య కుటుంబ సభ్యులు బుధవారం వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ మా తండ్రి లక్ష్మయ్య మొదటి వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు దుస్తులు, భోజనాలను అందిస్తున్నా మన్నారు. ప్రతి ఒక్కరూ తమకున్న దాంట్లో ఎంతో కొంత సమాజసేవ చేయాలన్నారు. మంగళవీరేంద్ర,కృష్ణయ్య,రామాంజనేయులు,మేనేజర్‌మోహన్ పాల్గొన్నారు.

కన్నుల పండువగా లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం

విశాలాంధ్ర-ఆస్పరి : మండల పరిధి లోని జోహరాపురం గ్రామంలో గౌరమ్మ పండుగను పురస్కరించుకుని లక్ష్మీ నరసింహ స్వామి, ఆంజనేయ స్వాముల రథోత్సవాన్ని బుధవారం సాయంత్రం 6 గంటలకు కన్నుల పండుగగా అశేష భక్త జనుల మధ్యన నిర్వహించారు. ఉదయం స్వామివారికి ఆకు పూజ అభిషేకం కుంకుమార్చన మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అశేష జన సందోహం మధ్య స్వామి వారి రథోత్సవాన్ని మంగళ వాయిద్యాలు మధ్య గ్రామా పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ రథోత్సవాన్ని తిలకించేందుకు చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని రథోత్సవాన్ని తిలకించారు. అనంతరం వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చూసుకోకుండా ఎస్సై వరప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నెల్లూరప్ప, ఎంపీటీసీ శ్రీరాములు, సింగిల్ విండో మాజీ చైర్మన్ నౌనేపాటి చౌదరి, మాజీ సర్పంచ్ మల్లేష్, ఆలూరు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ సాలి సాహెబ్, గ్రామ పెద్దలు చిరంజీవి రెడ్డి, సంజీవరెడ్డి, ఉచ్చిరప్ప, శివకోటి, జెడి రంగస్వామి, నాగన్నలు పాల్గొన్నారు.

ప్రజల కోసమే నిరంతరం కృషి చేస్తా

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : పాణ్యం నియోజకవర్గ పరిధిలోని, కల్లూరు అర్బన్ 34వ వార్డు, 88వ సచివాలయంలోని కాటసాని శివ నరసింహరెడ్డి నగర్, గీతా నగర్, తదితర వార్డులలో ప్రజల కోసమే పని చేస్తామని పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి బుధవారం తెలిపారు.ఆయన మాట్లాడుత రాష్ట్రంలో ముఖ్యమంత్రి. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వా న్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివా లయ సిబ్బందిని ఆదేశించారు. స్థానిక వార్డ్ కార్పొరేటర్ ఎరుకల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లుగాజుల శ్వేతారెడ్డి, సాపురు మాధురి, దండు లక్ష్మీకాంత్ రెడ్డి,కాశపోగు జయరాముడు, నారాయణరెడ్డి, సుదర్శన్ రెడ్డి,కల్లూరు జడ్పీటీసీ ఆల ప్రభాకర్ రెడ్డి,పెద్దపాడు మాజీ సర్పంచ్ శ్రీదర్ రెడ్డి,వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోలు గోపాల్ రెడ్డి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి అక్కిమి హనుమంతు రెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలువురు నాయకులు, కార్యకర్తలు, సచివాలయసిబ్బంది,సంబంధితఅధికారులు పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర- పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక గ్రంథాలయంలో బుధవారం గ్రంథాలయ అధికారిణి ఆశాజ్యోతి ఆధ్వర్యంలో గ్రంథాలయాల అభివృద్ధి - ప్రజల భాగస్వామ్యం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, కార్యదర్శి ప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు గ్రంథాలయానికి కావలసిన మౌళిక వసతులపై చర్చించారు.గ్రంథాలయంలో బండల పరుపు, పెయింటింగ్, ప్రహరి గోడ, బాత్ రూముల నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. హాజరైన వారం దరూ గ్రంథాలయ సభ్యత్వం తీసుకున్నారు. ఈ సమావేశంలో వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎంపిపి రఘురామ్, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు,ఎంపిడిఓరమణప్ప,వైసీపీనాయకులు జాము మూకన్న, ప్రజాసంఘంనాయకులుతిక్కన్న,ఏఎస్ఐనటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గర్భవతులకు ఉచిత భోజనం పంపిణీ

విశాలాంధ్ర - అవుకు : పట్టణం లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల 9వ తేదీన నిర్వహించే ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభ్యాన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుష్మ, డాక్టర్ యమునాలు గర్భవతులకు వైద్య పరీక్షలను నిర్వహించారు.79 మంది గర్భవతులను పరీక్షించి వారికి అవసరం ఉన్న రక్త పరీక్షలు, మందులు మరియు స్కానింగ్ చేశారు.ఇందులో 16 మందిని అధిక ప్రమాదకర గర్భవతులుగా గుర్తించి వారిలో ఒకరిని మాత్రమే హయ్యర్ ప్రభుత్వ హాస్పిటల్స్ కి రెఫర్ చేయడం జరిగిందని తెలిపారు. గర్భవతులకు గర్భస్థ మరియు ప్రసవం తర్వాత తీసుకోవ లసిన జాగ్రత్తలపైఅవగాహన కల్పించినారు. ఉప్పలపాడు ప్రాథ మిక వైద్యాధికారి డాక్టర్ టి వినోద్ కుమార్ వారి సిబ్బంది సహకారం చే గర్భవతులకు ఉచిత మధ్యాహ్న భోజనము సరఫరా చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ యమునా,డాక్టర్ పి రవికుమార్, ఎంత సూపర్వైజర్ కమల్ సాహెబ్, పీహెచ్ఎన్ మల్లేశ్వరి, వేణుగోపాల రాజు ,దానమ్మ, తెరిసమ్మ, సామాజిక ఆరోగ్య కేంద్రం అవుకు సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

విశాలాంధ్ర - కౌతాళం రూరల్ : గ్రామీణ ప్రాంతాలలో విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని వైసీపీ జిల్లా కార్యదర్శి అత్రి గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉప్పర హాల్ గ్రామంలో సీఎస్ జి కంపెనీ ద్వారా విద్యార్థులకు కంప్యూటర్ విద్యకు అవసరమైన పరికరాలను అందజేసింది. కంపెనీలో పనిచేస్తున్న పక్క గ్రామం రౌడ్డురు నివాసి సాయి ప్రసాద్ రెడ్డి కృషి వల్ల కంపెనీ ఈ సౌకర్యం కల్పించినట్లు గ్రామ నాయకుడు ఏకాంబర రెడ్డి తెలిపారు. గ్రామంలోని పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్న కారణంగా విద్యార్థులకు ఉపయోగం వచ్చే విధంగా కంపెనీ అధికారులతో చర్చించి అవకాశాన్ని కల్పిం చడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు చక్కగా వినియోగించుకొవాలని సూచించారు. విద్యతో ఉద్యోగం కాకుండా సంస్కారం, సమాజ అభివృద్ధికి పాటుపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని మండల కన్వీనర్ నాగరాజ్ గౌడ్ ఉపాధ్యాయులను కోరారు.మండల నాయకులు రాఘవేందర్ రెడ్డి, దొడ్ల సుబ్బరాజు, హాల్వి బసవ రాజు, ఆర్డిఫ్ స్వచ్ఛంద సంస్థ అధికారి గౌస్‌బాషా,ఉపాధ్యాయులు గంగాధర స్వామి, సోమిరెడ్డి, రషీద్, అయ్యన్న,నారాయణ, సునీత, ఉచ్చప్ప తదితరులు హాజరయ్యారు.

మిత్రుడికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-మద్దికెర : మద్దికెర గ్రామానికి చెందిన బాబా ఫక్రుద్దీన్ కు తనతోపాటు ఎస్ఎస్‌సి చదువుకున్న తన తోటి మిత్రులు రూ.20,000 ఆర్థిక సాయాన్ని అందించారు.బుధవారం ఈ సందర్భంగా వారి మిత్రులు మాట్లాడుతూ మద్దికేర గ్రామంలో 1993సంవత్సరంలో మేమంతా ఎస్ఎస్సి చదువుకున్నామని మా మిత్రుడికి హార్ట్ ఎటాక్ వచ్చిందన్నారు. మాయొక్క హెల్పింగ్ హాండ్స్ సొసైటీ తరపున చిన్న సాయాన్ని అందజేస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఏమైనా ఇబ్బందులు పడకుండా మామిత్రుడికి పూర్తి సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో శంకరయ్య, నాగరాజు, మంజుతదితరులు పాల్గొన్నారు.